క్లుప్తంగా

డీఐజీని కలిసిన మాజీ ఎమ్మెల్యే



డీఐజీ అమ్మిరెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి

ఉరవకొండ: ఇటీవల అనంతపురం రేంజ్ డీఐజీగా నియమితులైన ఆర్.ఎస్. అమ్మిరెడ్డిని సోమవారం ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే, పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వై.విశ్వేశ్వరరెడ్డి డీఐజీ కార్యాలయంలో కలిశారు. ఈసందర్భంగా డీఐజీకు పుష్పగుచ్ఛం అందించి పలు అంశాల పై మాజీ ఎమ్మెల్యే సుదీర్ఘంగా చర్చించారు.

నిజవల్లి విద్యార్థికి సంస్కృతం పరీక్ష

కుందుర్పి: మండలంలోని నిజవల్లి గ్రామానికి చెందిన అజిత్‌కుమార్‌కు సోమవారం 30 మార్కులకు సంస్కృతం పరీక్షను ఉపాధ్యాయులు రాయించారు హెచ్‌ఎం తప్పిదం వల్ల పరీక్ష దరఖాస్తు సమయంలో తెలుగుకు బదులు సంస్కృతం పేపర్ ఆన్‌లైన్ నమోదు చేయడంతో ఈ నెల 6న 70మార్కులకు కాంపోజిషన్ తెలుగు పేపర్ రాయించారు. సోమవారం మరో 30 మార్కులకు పరీక్ష నిర్వహించినట్లు ఉపాధ్యాయులు తెలిపారు.

కువ్వాడమ్మ జాతర



రథోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

బ్రహ్మసముద్రం: మండలంలోని గొంచిరెడ్డిపల్లిలో సోమవారం కువ్వాడమ్మ జాతరను గ్రామస్తులు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి రథోత్సవాన్ని చేపట్టారు. డప్పు వాయిద్యాలు, సన్నాయి మేళాలు, నంది కోళ్ల ఉత్సవాల మధ్య రథోత్సవం ముందుకు సాగింది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ నాయకుడి మృతి

శెట్టూరు: మండలంలోని యాటకల్లు గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు గొల్ల సన్నప్ప ఆదివారం గుండెపోటుతో మృతి చెందినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. విషయం తెలుసుకున్న సర్పంచ్ ఈరన్న, మాజీ ఎంపీపీ రామభీమప్ప, నాయకులు ఈశ్వరప్ప, హనుమంతరాయుడు, అశ్వర్థనారాయణ, ఆకతోట సన్నప్ప తదితరులు మృతదేహానికి నివాళులర్పించారు.

వడదెబ్బపై అవగాహన



ఉపాధి కూలీలకు అవగాహన కల్పిస్తున్న హెల్త్ ఎడ్యుకేటర్ షఫీ

ఉరవకొండ: మండలంలోని రాకెట్ల, ఆమిద్యాల, మోపిడి తదితర గ్రామాల్లో మండతున్న ఎండల్లో పనిచేసి వస్తున్న ఉపాధి కూలీలకు హెల్త్ ఎడ్యుకేటర్ ఎస్ఎండీ షఫీ, సీహెచ్‌ఓ నాగరంగయ్య వడదెబ్బపై అవగాహన కల్పించారు. వారు మాట్లాడుతూ ఉపాధి కూలీలు, ఇతర పనులకు వెళ్లే వారు ఉదయం 10 గంటల్లోపు ఇంటికి చేరుకోవాలన్నారు.

దళితుల ఆలయ ప్రవేశం

కళ్యాణదుర్గం: మండలంలోని వర్లి గ్రామంలో కొన్ని రోజుల క్రితం అగ్రకులానికి చెందిన వారికి దళితులకు ఆలయ ప్రవేశ విషయంలో వివాదం జరిగింది. విషయం తెలుసుకున్న పోలీసులు, రెవెన్యూ అధికారులు సోమవారం ఆ గ్రామానికి వెళ్లారు. ఇరు కులాల వారు, గ్రామ పెద్దలతో సామరస్యంగా చర్చలు జరిపారు. అంటరానితనం చట్ట విరుద్ధమని సూచించారు. అనంతరం దళితులను ఆలయంలోనికి ప్రవేశం చేయించారు. ఈ సందర్భంగా దళితులు పూజలు చేశారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ తహసీల్దార్ నాగరాజు, రూరల్ సీఐ శ్రీనివాసులు,రూరల్ ఎస్ఐ సుధాకర్, టౌన్ ఎస్ఐ నాగమధు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

సూర్యప్రభ వాహనంపై శ్రీవారు



బొమ్మనహాళ్: మండల కేంద్రంలోని శ్రీదేవి, భూదేవి సమేత వెంకటేశ్వరస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీవారిని సూర్యప్రభ వాహనం, శేష వాహనంపై ఊరేగించారు. భక్తులు శ్రీవారికి పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

‘దుర్గం’లో నాలుగు లేన్ల రోడ్డు

- రూ.9 కోట్లతో నిర్మాణ పనులు
- హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు



ఫోర్ లేన్ రోడ్డు నిర్మాణం చేపట్టనున్న టీ సర్కిల్ కూడలి

కళ్యాణదుర్గం: పట్టణంలో రోడ్ల రూపురేఖలు మారనున్నాయి. రహదారుల అభివృద్ధిపై వైఎస్సార్‌సీపీ ప్రత్యేక శ్రద్ధ పెట్టింది. మంత్రి కేవీ ఉషశ్రీచరణ్ ప్రత్యేక చొరవతో పట్టణంలోని రెండు లేన్ల రోడ్డును నాలుగు లేన్లుగా అభివృద్ధి చేయనున్నారు. దీంతో వాహనదారులకు ట్రాఫిక్ ఇబ్బందులు తప్పనున్నాయి.

రూ.9 కోట్లతో రోడ్డు నిర్మాణ పనులు

కళ్యాణదుర్గం పట్టణ నడిబొడ్డున ఉన్న టీ సర్కిల్ నుంచి గాంధీ చౌక్, వాల్మీకి సర్కిల్ వరకు మడకశిరకు వెళ్లే ప్రధాన రహదారి డబుల్ లేన్ నుంచి ఫోర్ లేన్ వేయనున్నారు. ఇందుకు ప్రభుత్వం కార్పొరేట్ క్యాపిటల్ పథకం కింద కిలోమీటర్ రోడ్డు నిర్మాణానికి రూ.4.50 కోట్లు, వాల్మీకి సర్కిల్ నుంచి రింగ్ రోడ్డు వరకూ కిలోమీటర్ మేర మరో రూ.4.50 కోట్లు మొత్తంగా రెండు కిలోమీటర్ల మేర నాలుగు లేన్ల రోడ్డు నిర్మాణం కోసం రూ.9 కోట్లు ఖర్చు చేయనున్నారు. పనులను కేవీఎస్ఆర్ సంస్థ చేపట్టనుంది. కాగా నాలుగు లేన్ల రోడ్డు నిర్మాణంలో ప్రజలకు ఎలాంటి అంతరాయం లేకుండా డ్రైనేజీలు సైతం ఏర్పాటు చేయనున్నారు. ఇందుకు ప్రభుత్వ ఉన్నతాధికారుల ఆదేశాలు, ఆర్అండ్‌బీ అధికారుల సూచనల మేరకు కాంట్రాక్టర్లు ఇప్పటికే చేపట్టాల్సిన పనులపై ప్రణాళికలు సిద్ధం చేసుకున్నారు.

రోడ్లకు మహర్దశ

కళ్యాణదుర్గం పట్టణంలో రోడ్లకు మహర్దశ వచ్చింది. మంత్రి ఉషశ్రీచరణ్ ప్రత్యేక చొరవతో రెండు లేన్ల నుంచి నాలుగు లేన్ల రోడ్డుకు మోక్షం ఏర్పడింది. రోడ్డు నిర్మాణంతో పాటు ప్రజలకు ఎలాంటి అసౌకర్యం లేకుండా డ్రైనేజీ సైతం నిర్మించనున్నారు. నాలుగు లేన్ల రోడ్డు నిర్మిస్తే ఇక వాహన దారులకు ఎలాంటి ఇబ్బందులు ఉండవు. పట్టణంలో ట్రాఫిక్ సమస్య తీరనుంది.



– జయం ఫణి, మున్సిపల్ వైస్ చైర్మన్, కళ్యాణదుర్గం

తాగునీటి కొరత రానీయకండి

రాయదుర్గం: పట్టణంలో తాగునీటి కొరత రానీకుండా జాగ్రత్తలు పాటించాలని, ఈ విషయంలో నిర్లక్ష్యం వహించే సిబ్బందిపై కఠిన చర్యలు తప్పవని మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప, కమీషనర్ దివాకర్‌రెడ్డి హెచ్చరించారు. సోమవారం చైర్మన్ చాంబర్‌లో డీఈ రామమూర్తి, ఫిట్టర్లతో వారు సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ తాగునీటి ఇబ్బందులతో పాటు, ఏ ప్రాంతంలో ఏ సమస్య రావొచ్చనే అంశం పై ముందస్తుగా ప్రణాళికలు చేపట్టాలన్నారు. ఫిట్టర్లు మరింత బాధ్యతగా విధులు నిర్వహించాలన్నారు. క్రమం తప్పకుండా వార్డుల వారీగా నీరు విడుదల చేయాలన్నారు. రంజాన్ పర్వదినం దగ్గర్లోనే ఉండడంతో కొరతన్న మాట వినబడకుండా తాగునీరు సమకూర్చే బాధ్యత తీసుకోవాలన్నారు. ఆ తర్వాత కొత్త మోటర్లు ఏర్పాటుకు కృషి చేద్దామని వివరించారు.

విప్ చొరవతోనే పైప్‌లైన్ పునరుద్ధరణ..

కణేకల్లు పంప్‌హౌస్ నుంచి పట్టణంలోని ప్రధాన ఓహెచ్‌ఆర్‌కు సరఫరా జరిగే పైప్‌లైన్ దెబ్బతిని తాగునీటి సరాఫరాలో కొంత ఇబ్బందులు తలెత్తిన మాట వాస్తవమేనని కమిషనర్ స్పష్టం చేశారు.



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్, కమిషనర్

సమస్యను విప్ కాపు రామచంద్రారెడ్డి దృష్టికి తీసుకెళ్లగా.. ప్రత్యేక చొరవ తీసుకుని సకాలంలో సామగ్రి సమకూర్చేలా కృషి చేశారన్నారు. దీంతో కేవలం రెండు రోజుల వ్యవధిలోనే పునరుద్ధరణ పనులు చేపట్టామన్నారు. చైర్మన్, కౌన్సిల్ బృందం, అధికార యంత్రాంగం మొత్తం ప్రజల కోసం అహర్నిశలూ పనిచేస్తున్నామని, తమ కష్టాన్ని ప్రజలు గుర్తించినా కొందరు కావాలనే విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు శ్రీనివాసరెడ్డి, కొంతెం దేవరాజు, తట్టే మంజు, వార్డు ఇన్‌చార్జులు పొరాళ్ల శివ, శ్రీరామిరెడ్డి, దివాకర్, చందన రామాంజనేయులు పాల్గొన్నారు.

కాలవా.. రెచ్చగొట్టి చిచ్చు పెట్టొద్దు

కణేకల్లు: టీడీపీ కార్యకర్తలతో రెచ్చగొట్టించేలా మాట్లాడించి గ్రామాల్లో చిచ్చు పెట్టొద్దని మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులకు వైఎస్సార్‌సీపీ నాయకులు సురేష్‌రెడ్డి, మనప్పాచారి, , మహబూబ్‌బాషా, హనుమంతరెడ్డి, కురుబ కిశోర్‌గౌడ్ హితవు పలికారు. బ్రహ్మసముద్రం గ్రామంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఓ వైపు అభివృద్ధి, మరో వైపు సంక్షేమ పథకాలను అందిస్తూ ప్రజల్లో విశేష ఆదరణ పొందుతుంటే చూసి ఓర్వలేని కాలవ... కార్యకర్తలతో చిల్లర రాజకీయాలు చేయిస్తున్నారన్నారు. టీడీపీ నాయకుడు రామప్ప గత చరిత్ర ఎంటో ప్రజలకు బాగా తెలుసునన్నారు. టీడీపీ హయాంలో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాల్లో ప్రజల నుంచి ఎంత పీక్కోతిన్నాడో, ఆర్డీటీ ఇళ్ల నిర్మాణాల్లో అవినీతిని బయటపెడతామన్నారు. అభివృద్ధి కోసం అమర్నిశలూ శ్రమించే ప్రభుత్వ విప్ కాపును విమర్శిస్తావా? అంటూ మండిపడ్డారు. గ్రామంలో అభివృద్ధి విషయంతోపాటు ప్రజలకు చేసిన లబ్ధిపై ఏ ప్రభుత్వం ఎంత చేసిందో ప్రజల్లోనే తేల్చుకుందాం రమ్మంటూ సవాల్ విసిరారు.

దిగుజారుడు రాజకీయాలు మానుకోండి

గుమ్మఘట్ట: టీడీపీ నాయకులు దిగుజారుడు రాజకీయాలు మానుకోవాలని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బోయ మంజునాథ మండిపడ్డారు. పట్టణంలోని ఆర్ అండ్‌బీ అతిథి గృహంలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో టీడీపీ నాయకులు 75 వీరాపురం, పూలకుంట గ్రామాల్లో చేసిన ఆరోపణలపై ఆయన తీవ్రంగా ఖండించారు. ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డిని విమర్శించే స్థాయి, అర్హత వారికి లేదన్నారు. చిల్లర రాజకీయాలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. అభివృద్ధిపై చర్చించడానికి వైఎస్సార్‌సీపీ నాయకులు ఎప్పుడైనా, ఎక్కడికైనా వచ్చేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. అప్పట్లో మాజీ సీఎం చంద్రబాబు, మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు రాయదుర్గానికి మూడుసార్లు వచ్చి బీటీ ప్రాజెక్టుకు కృష్ణాజలాలను తీసుకువచ్చి సస్యశ్యామలం చేస్తామని హామీ ఇచ్చి ప్రజలను మభ్యపెట్టి మోసం చేసింది నిజం కాదా ధ్వజమెత్తారు. రాబోవు ఎన్నికల్లో టీడీపీ భూస్థాపితం కావడం ఖాయమన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పీఎస్ మహేష్, ఎంపీటీసీ ఈరన్న, సచివాలయాల మండల కన్వీనర్ సుధాకర్‌రెడ్డి, నాయకులు రామాంజనేయులు, హేమారెడ్డి, గుమ్మఘట్ట రాజు, వెంకటేశులు, శీన సూరయ్య తదితరులు పాల్గొన్నారు.

‘ఫ్యామిలీ డాక్టర్’తో అందుబాటులో వైద్యం

బొమ్మనహాళ్: ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంతో గ్రామీణ ప్రజలకు ముంగిట్లో వైద్యం అందుతోందని శ్రీధరఘట్ట పీహెచ్‌సీ వైద్యాధికారిణి గీతాభార్గవి అన్నారు. సోమవారం మండలంలోని లింగదహాళ్ గ్రామంలో ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమం నిర్వహించారు. ఆమె రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి సూచనలు, సలహాలు అందించారు. అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. అలాగే గర్భిణులు, బీపీ, షుగర్ వ్యాధిగ్రస్తులకు పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ ఉమాదేవి, ఆరోగ్య కార్యకర్త వెంకటరమణ, అలివేలు, ఎర్రమ్మ, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

భూసార పరీక్షలు తప్పనిసరి

కణేకల్లు: భూసార పరీక్షల ఫలితంగా భూముల్లో అనువైన పంటలు సాగు చేస్తే మేలైన దిగుబడి సాధ్యమని రాయదుర్గం ఏడీఏ లక్ష్మానాయక్ అన్నారు. స్థానిక వ్యవసాయ కార్యాలయంలో సోమవారం భూసార పరీక్షలపై ఒక రోజు శిక్షణ తరగతులు నిర్వహించారు. కార్యక్రమంలో ఏఈ శ్రవణ్‌కుమార్, ఎంఈపీఓలు, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందుతో సోదరభావం

రాయదుర్గంటౌన్/ఉరవకొండ: రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని రాయదుర్గం పట్టణంలోని ఓబుళాచారి రోడ్డు వద్ద మక్కా మసీదులో సోమవారం సాయంత్రం ఇఫ్తార్ విందు చేపట్టారు. కాలనీకి చెందిన ముస్లిం యువకుల మిత్ర బృందం దాదు, మాస్టర్‌దాదు, డ్రైవర్ ఫారూక్, జుబేర్, యూసుఫ్, తదితరుల ఆధ్వర్యంలో దాదాపు 1000 మందికి ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. అలాగే ఉరవకొండలోని జామియా మసీదులో పట్టణానికి చెందిన హెడ్ కానిస్టేబుల్ గురికాల శివప్రసాద్ 300 మంది ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు.

అరవకూరులో వన భోజనాలు

ఉరవకొండ(కూడేరు): కూడేరు మండలంలోని అరవకూరు గ్రామమంతా ఖాళీ అయింది. ఏటా శ్రీరామనవమి తర్వాత గ్రామస్తులు ఇళ్లకు తాళాలు వేసి, ఊరు బయటకు వెళ్లి వన భోజనాలు చేయడం ఆనవాయితీ. సోమవారం ఉదయం 6 గంటలకే శ్రీరాముని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం వంటసామగ్రితో ఊరి బయటకు చేరుకున్నారు. అక్కడే చెట్ల నీడన వన భోజనాలు చేసి సాయంత్రం ఇళ్లకు చేరుకున్నారు.

బాధితులకు తక్షణసాయం అందజేత

కంబదూరు: మండలంలోని ఒంటారెడ్డిపల్లికి చెందిన వడ్డే వెంకటేశులు(38) అనారోగ్యంతో మృతి చెందాడు. సోమవారం మృతుని కుటుంబానికి వైఎస్సార్ బీమా కింద తక్షణ సాయం రూ.10 వేల నగదును సచివాలయాల మండల కన్వీనర్ సాకే గంగాధర్ అందజేశారు. మిగిలిన బీమా సొమ్ము వ్యక్తిగత ఖాతాలోకి జమవుతుందన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు హనుమంతరాయుడు, శ్రీనివాసులు, వెంకటేశులు, మల్లికార్జున, రామ్మూర్తి, నరసన్న, జల్లిపల్లి రామకృష్ణ, నాగప్ప, రామ్మూర్తి,వెల్ఫేర్ అసిస్టెంట్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

వజ్రకరూరు: మండలంలోని గూళ్యపాళ్యం గ్రామానికి చెందిన బోయ పంచకుల రాజు (45) ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. సోమవారం అతడి భార్య స్రవంతికి వైఎస్సార్ బీమా తక్షణ సాయం కింద రూ.10వేల అందజేశారు. కార్యక్రమంలో జేసీఎస్ మండల కన్వనర్ రాచన్నగౌడ్, సర్పంచు కురుబ లక్ష్మయ్య, ఎంపీటీసీ ఈశ్వరమ్మ, గ్రామ కార్యదర్శి వెంకటేష్, సచివాలయ కన్వీనర్ సురేంద్ర, వలంటీర్ షబానా బేగం తదితరులు పాల్గొన్నారు

27న మండల సమావేశం

రాయదుర్గం రూరల్: మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం ఈ నెల 27న నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ కొండయ్య సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. మండల ప్రజాపరిషత్ కార్యాలయ సమావేశ భవనంలో ఉదయం 11 గంటలకు నిర్వహించే కార్యక్రమానికి మండల పరిషత్ అధ్యక్షుడు, జిల్లా, మండల ప్రాదేశిక సభ్యులు, కో ఆప్షన్ సభ్యులు, సర్పంచ్‌లు, అధికారులు హాజరు కావాలని ఆయన కోరారు.

అగ్నిప్రమాదాల నివారణే లక్ష్యం

రాయదుర్గంటౌన్/ఉరవకొండ/కళ్యాణదుర్గం: అగ్ని ప్రమాదాల నివారణే లక్ష్యంగా అగ్నిమాపక శాఖ 24 గంటలూ అందుబాటులో ఉంటుందని రాయదుర్గం ఫైర్ ఆఫీసర్ ఆదిశేషయ్య అన్నారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా సోమవారం రాయదుర్గం పట్టణంలోని రాజీవ్‌గాంధీ కాలనీ, గ్యాస్ గో డౌన్ ఏరియాల్లో ప్రమాదాల నివారణ, జాగ్రత్తలపై కరపత్రాలు పంపిణీ చేస్తూ అవగాహన కల్పించారు. అలాగే ఉరవకొండలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో అగ్నిమాపక శాఖ అధికారి భీమలింగయ్య, సిబ్బంది పాల్గొన్నారు. అదేవిధంగా కళ్యాణదుర్గంలోని ఎస్వీజీఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కార్యక్రమంలో ఫైర్ ఆఫీసర్ నజీర్ అహ్మద్, అధ్యాపకులు పాల్గొన్నారు.

తప్పిపోయిన విద్యార్థిని ప్రత్యక్షం

కుందుర్పి: మండలంలోని అపిలేపల్లిలో ఇద్దరు పదోతరగతి విద్యార్థినులు అదృశ్యమైన విషయం తెలిసిందే. శనివారం మధ్యాహ్నం పరీక్ష ముగిసిన అనంతరం స్వగ్రామం వెళ్లకుండా అదృశ్యమయ్యారు. కాగా ఓ విద్యార్థిని సోమవారం మధ్యాహ్నం కర్ణాటక వైఎస్‌హెచ్ కోట బస్టాండ్‌లో ఉండ టాన్ని గమనించిన అపిలేపల్లి గ్రామస్తులు కుందుర్పి పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చారు. మరో విద్యార్థిని ఆచూకీ తెలియాల్సి ఉందని పోలీసులు తెలిపారు.

‘బీజేపీకి రాజకీయ సమాధి ఖాయం’

ఉరవకొండ(కూడేరు): రాబోవు ఎన్నికల్లో బీజేపీకి ప్రజలు రాజకీయ సమాధి కట్టడం ఖాయమని సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్ అన్నారు. సోమవారం కూడేరు మండలంలోని అరవకూరు, కమ్మూరు గ్రామంలో సీపీఐ, సీపీఎం సంయుక్తగా చేపట్టిన ప్రచార భేరి కార్యక్రమంలో భాగంగా పాదయాత్ర చేపట్టారు. ఆయన మాట్లాడుతూ మోదీను గద్దెదించి దేశాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కేశవరెడ్డి, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి మల్లికార్జున, గిరిజన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు బాలరంగయ్య, సీపీఎం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కృష్ణమూర్తి, సీపీఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

సువార్త మహాసభల పోస్టర్ల విడుదల

కళ్యాణదుర్గం: గుంటూరులో జరిగే సువార్త మహాసభల (కన్వెన్షన్) పోస్టర్లను స్థానిక అగాపే కల్వరి చర్చిలో విడుదల చేశారు. ఉత్తమ సామాజిక సేవా అవార్డు గ్రహీత చల్లా కిషోర్‌చౌదరి, పాస్టర్లు బసవరాజు, బిజయ్య , పాల్, బిషప్ జాన్సన్, జాన్‌బాబు మాట్లాడుతూ ఈ నెల 25 నుంచి 28 వరకు ఈ సువార్త మహాసభలు జరుగుతాయన్నారు. మహాసభలను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పాస్టర్లు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

‘దళిత జాతికి లోకేష్ క్షమాపణ చెప్పాలి’

ఉరవకొండ: టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ దళితులను కించపరుస్తు మరో సారి మాట్లాడితే సహించేది లేదని ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఎగ్గుల శ్రీనివాసులు హెచ్చరించారు. సోమవారం స్థానిక అనంతపురం జాతీయ రహదారి వద్ద దేవాంగ కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. యువగళం పేరుతో ప్రజలను దగా చేస్తున్న లోకేష్ నంద్యాల జిల్లా జక్కసానిపల్లిలో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమంలో ‘దళితులు పీకేది ఏమీ లేదు...పొడిచేది ఏమీ లేదు’ అంటూ దళిత జాతి మొత్తాన్ని కించపరుస్తూ వాఖ్యలు చేశారన్నారు. గతంలో టీడీపీ అధినేత చంద్రబాబు కూడా మాదిగలుగా పుట్టాలని ఎవ్వరైనా కోరుకుంటారా? అనడంతోనే దళితులు ఒక్కటై గత ఎన్నికల్లో టీడీపీకి గట్టిగా బుద్ధి చెప్పారన్నారు. లోకేష్ క్షమాపణ చెప్పకపోతే దళితుల సత్తా ఎంటో రాబోవు ఎన్నికల్లో టీడీపీకు చూపుతామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్సీ విభాగం నాయకులు పురుషోత్తం, నగేష్, బండారు శోభరాణి, సాకేశంకర్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల తనిఖీ

వజ్రకరూరు: మండలంలోని బోడిసానిపల్లి ప్రభుత్వ పాఠశాలను సర్పంచు మోనాలిసా తనిఖీ చేశారు. విద్యార్థులు బాగా చదువుకుని ప్రయోజకులు కావాలని ఆమె సూచించారు.

ఇంటి ముంగిటకే పథకాలు



సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందజేస్తున్న ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి , జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ

- ‘గడప గడప’లో ప్రభుత్వ విప్ కాపు, జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ

రాయదుర్గం రూరల్: ఏ రాష్ట్రంలో లేని విధంగా ఏపీలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో మాత్రమే సంక్షేమ పథకాలు డోర్ డెలివరీ అవుతున్నాయని ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి, జెడ్పీ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ అన్నారు. మండలంలోని నాగిరెడ్డిపల్లిలో సోమవారం జెడ్పీటీసీ మల్లికార్జున, జంగమ కార్పొరేషన్ డైరెక్టర్ పుష్పావతి, ఎంపీపీ విద్యావతితో కలసి వారు గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. వారిని సర్పంచ్ గంగమ్మ ఆధ్వర్యంలో ప్రజలు తప్పెట్లతో స్వాగతం పలికి, ఘనంగా సన్మానించారు. అనంతరం వారు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందించిన సంక్షేమ ఫలాల గురించి వివరించారు. దుష్ట చతుష్టయం, పచ్చ నాయకులు అడ్డంకులు సృష్టించినా ఇచ్చిన మాటకు కట్టుబడి సంక్షేమ క్యాలెండర్ ప్రకారం పథకాలు అందించిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మాత్రమే అన్నారు. ప్రతి పథకంలోను మహిళలను భాగస్వామ్యం చేస్తూ , మహిళల ఆర్థిక పరిపుష్టికి కృషి చేస్తున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో జగన్‌ను ఆశీర్వదించాలన్నారు. మోసకారి చంద్రబాబును ఎమరూ నమ్మొద్దన్నారు. కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యుడు దిలావర్ బాషా, శివారెడ్డి, బోర్‌వెల్ నాగిరెడ్డి, ముక్కణ్ణ, సచివాలయాల మండల కన్వీనర్ ధనుంజయ, బొజ్జప్ప, కదరంపల్లి బాబులు, కొండాపురం రామన్న, జుంజురాంపల్లి మఠం నగేష్ , హనుమంతరాయుడు, కొల్లన్న, వేపరాల వెంకటస్వామి, నాగేంద్ర, రాఘవేంద్ర, నాగిరెడ్డిపల్లి రాఘవేంద్ర రెడ్డి, తహసీల్దార్ మారుతి, ఎంపీడీఓ కొండయ్య, ఈఓపీఆర్డీ రఘురామారావు, ఏపీఓ నీరజ, ఏఈ బాలుమహేంద్ర తదితరులు పాల్గొన్నారు.

నేడు కెంచానపల్లిలో..

మండలంలోని కెంచానపల్లిలో మంగళవారం ఉదయం 6 గంటలకు ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి నేతృత్వంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ విద్యావతి, ఎంపీడీఓ కొండయ్య తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు హాజరుకావాలని వారు కోరారు.

‘స్పందన’ అర్జీలను సత్వరమే పరిష్కరించండి

కళ్యాణదుర్గం: ప్రతి సోమవారం నిర్వహించే ‘స్పందన’లో వచ్చే అర్జీలను సత్వరమే పరిష్కరించాలని ఆర్డీఓ నిశాంత్‌రెడ్డి సూచించారు. స్థానిక రెవెన్యూ డివిజినల్ కార్యాలయంలో సోమవారం ‘స్పందన’ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కార్యక్రమానికి ఆయా శాఖల అధికారులు తప్పకుండా హాజరుకావాలన్నారు. శాఖల వారీగా వచ్చే అర్జీలను పరిశీలించి బాధితులకు న్యాయం చేయాలన్నారు. భూ సమస్యలుంటే క్షేత్రస్థాయిలో పరిశీలించాలన్నారు. అర్జీదారులను కార్యాలయాల చుట్టూ తిప్పుకోకూడదన్నారు. చాలామంది అర్జీ దారులు మండల స్థాయిలో సమస్యలు పరిష్కారం కాలేదని కలెక్టరేట్‌కు వెళ్తున్నారన్నారు. అనంతరం పలు సమస్యలపై వచ్చిన అర్జీలను ఆర్డీఓ స్వీకరించారు. కాగా కళ్యాణదుర్గం నియోజకవర్గంలో ఇంటి స్థలాలు మంజూరు చేయాలని జర్నలిస్టులు ఆర్డీఓకు వినతిపత్రం అందజేశారు.



అర్జీలను స్వీకరిస్తున్న ఆర్డీఓ నిశాంత్‌రెడ్డి

సంక్షేమ ప్రభుత్వానికి పట్టం కడదాం



శెట్టూరు: అడవిగొల్లపల్లిలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమ దృశ్యం



వజ్రకరూరు: గడేహోతూరులో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహిస్తున్న నేతలు

శెట్టూరు/బెళుగుప్ప/కంబదూరు/వజ్రకరూరు: గత నాలుగేళ్లుగా సంక్షేమ పథకాలు అందజేసిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి మరోసారి పట్టం కట్టాలని వైఎస్సార్‌సీపీ నాయకులు అన్నారు. సోమవారం శెట్టూరు మండలంలోని అడవిగొల్లపల్లి, ఐదుకల్లు గ్రామాల్లో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు ప్రకాష్, విరుపాక్షి, ఎంపీటీసీలు నరసింహులు, నాగమణి, నాయకులు రాజశేఖర్, లింగమయ్య, తిప్పేస్వామి, మల్లికార్జున, యానిమేటర్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు. బెళుగుప్ప మండలంలోని బెళుగుప్ప తండా, తగ్గుపర్తిలో నిర్వహించిన కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్, మండల అగ్రి బోర్డు చైర్మన్ శ్రీనివాస్, సర్పంచ్ సాలిబాయి, ఎంపీటీసీ శకుంతలాబాయి, వైస్ ఎంపీపీ పుష్పావతి, నాయకులు రాజగోపాల్, ఎర్రిస్వామి, నరేంద్ర పాల్గొన్నారు. అలాగే కంబదూరు మండలంలోని జెల్లిపల్లి, ఓబగానిపల్లి, కంబదూరు గ్రామాల్లో నిర్వహించిన జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమంలో సచివాలయ మండల కన్వీనర్ సాకే గంగాధర్, వైఎస్సార్‌సీపీ రైతు విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి నీలి శంకరప్ప, ఎంపీటీసీలు కుమార్, బసప్ప, నాయకులు ధనరాజ్, చెన్నకేశవులు, కిరణ్, రామస్వామి, రామాంజి, వెంకటేశులు, శీన, హనుమంతరాయుడు, రామకృష్ణ, నాగన్న, రమేష్, తిమ్మ, అంజి, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు. వజ్రకరూరు మండలంలోని పందికుంట, ధర్మపురి, గడేహోతూరు, రాగులపాడు, గూళ్యపాళ్యం, చాబాల, వజ్రకరూరు, కమలపాడు, ఛాయాపురం గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమంలో ఎఫ్‌పీఓ చైర్మన్ అమర్‌నాథ్ సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు సోమశేఖర్‌రెడ్డి పీఏసీఎస్ అధ్యక్షుడు సుధీర్ రెడ్డి, పీఏసీఎస్ మాజీ డైరెక్టర్ భరత్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి వెంకటరెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ రాచన్నగౌడ్ వైఎస్సార్‌సీపీ కిసాన్ సెల్ కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి జేసీఎస్ మండల కన్వీనర్ రాచన్నగౌడ్, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

రూ.42.75 కోట్లతో రహదారుల అభివృద్ధి

రాయదుర్గం/గుమ్మఘట్ట: రాయదుర్గం నియోజకవర్గంలోని ఏఐఐబీ, ఏఎంసీ పథకాల ద్వారా 33 గ్రామీణ రహదారుల అభివృద్ధికి రూ.42.75 కోట్ల నిధులు మంజూరైనట్లు అనంతపురం డివిజన్ పీఐయూ ఈఈ కేవీ ప్రసాద్ తెలిపారు. సోమవారం ఆయన రాయదుర్గం పట్టణంలోని రోడ్లు, భవనాల శాఖ అతిథి గృహంలో డీఈ రామమోహన్‌రెడ్డి, జేఈ రామాంజనేయులరెడ్డి, కాంట్రాక్టర్ కొత్తపల్లి సత్యనారాయణరెడ్డితో కలసి మాట్లాడారు. జీఓ 59 ద్వారా మరో 12 పనులకు రూ.21.60 కోట్ల నిధులు కూడా మంజూరయ్యాయన్నారు. ఈ పనులకు సంబంధించి టెండర్ ప్రాసెస్ చేపట్టే విషయంపై పర్యవేక్షణ కోసం వచ్చామన్నారు. 33 గ్రామీణ రహదారుల నిర్మాణం పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి కావస్తున్నాయన్నారు. విప్ కాపు రామచంద్రారెడ్డి ప్రత్యేక చొరవతో నూతన రోడ్లు ఏర్పాటు కాబోతున్నాయన్నారు. అంతకుముందు ఆయన గుమ్మఘట్ట మండలంలోని భూపసముద్రం రోడ్డు నుంచి బేలోడు, రంగచేడు, కలుగోడు గ్రామాలకు వెళ్లే బీటీ రోడ్డును పరిశీలించారు. అలాగే భూపసముద్రం రోడ్డు నుంచి నేత్రపల్లికి వెళ్లే రహదారిని పీఆర్ డీఈఈ రాంమోహన్‌రెడ్డితో కలిసి పరిశీలించారు. పనులను వేగవంతంగా పూర్తిచేయాలని కాంట్రాక్టర్లు కొత్తపల్లి సత్యనారాయణరెడ్డి, ఆర్‌టీ కాంతారెడ్డిని ఆదేశించారు.



మాట్లాడుతున్న ఈఈ కేవీ ప్రసాద్